అభివృద్ధి పనులపై దృష్టి సారించండి

మలక్‌పేట: పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్ విభాగం అధికారులతో కలిసి శుక్రవారం మూసారంబాగ్ డివిజన్‌లో సాయినగర్, బదాబజార్, జహీర్ రెసిడెన్సీ ప్రాంతాల్లో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాక్స్ డ్రైన్, సీసీ రోడ్లు పరిశీలించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వరద నీరు నిల్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని కాలనీవాసులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట జీహెచ్‌ఎంసీ ఏఈ రవికాంత్, అధికారులు, మజ్లిస్ పార్టీ నాయకులు ఉన్నారు.


మూసారంబాగ్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బలాల, అధికారులు

108 కలశాలతో అభిషేకం


108 కలశాలతో అభిషేకంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్‌లోని గడ్డిఅన్నవర క్షేత్ర వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయ 22వ వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. పూర్ణాహుతి హోమం, బేరి పూజ, 12 రకాల ప్రసాదాలచే స్వామివారికి నైవేద్యం సమర్పించినట్లు ఆలయ చైర్మన్ వూర నర్సింహ గుప్తా తెలిపారు. ఆరురోజుల పాటు వైభవంగా నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు రమణయ్య, చిదర రమేష్, సూరరిశెట్టి వీరేశం, పొద్దుటూరి కుమార స్వామి, వక్కలంక శ్రీనివాసరావు, కోశాధికారి మార్గం రమేష్, వైస్ చైర్మన్ పాల్తి శ్రీనివాస్, బచ్చు సత్యనారాయణ పాల్గొన్నారు.

నాసిరకం పనులకు నిదర్శనం..

మ్యాన్‌హోల్ పక్కన దిగబడ్డ స్కూల్ బస్

చంపాపేట: విద్యార్థులను స్కూల్‌కు తీసుకెళ్తున్న ప్రైవేట్ పాఠశాల మాన్‌హోల్ పక్కన రోడ్డులో దిగబడిన ఘటన శుక్రవారం చంపాపేట డివిజన్‌లో జరిగింది. వివరాలు.. సరూర్‌నగర్, చంపాపేట, కర్మన్‌ఘాట్ నుంచి ప్రతి రోజూ పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లే ఓ స్కూల్ బస్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీ ఆర్చ్ సమీపంలోని మాన్‌హోల్ పక్కన రహదారిపై దిగబడిపోయింది. బస్ విద్యుత్ స్తంభం వైపు ఒరగడంతో విద్యార్థులంతా ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానికులు విద్యార్థులందరినీ బస్ నుంచి దించి వేరే బస్‌లో సురక్షితంగా పాఠశాలకు చేర్చారు. నాణ్యత లేకుండా సీసీ రోడ్డు నిర్మించడం వల్లే ఇలాంటి ఘటనలు కాలనీలో జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.


రహదారిపై దిగబడ్డ బస్

ఎప్పటికప్పుడు చెత్త తొలగింపునకు చర్యలు


కార్మికుడికి రిక్షా అందజేస్తున్న రాజశేఖర్‌రెడ్డి

లింగోజిగూడ: కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కాలనీల ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్‌లోని కాకతీయ కాలనీలో చెత్తను తొలగించేందుకు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొత్తగా కొనుగోలు చేసిన చెత్త రిక్షాను శుక్రవారం రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో కార్మికులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా..తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలను శుభ్రంగా ఉంచడంలో జీహెచ్‌ఎంసీ కార్మికుల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రఘుపతి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు అమీవుద్దీన్, యాదగిరి పాల్గొన్నారు.

పీవీ సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్సీ సురభి వాణిదేవి

దిల్‌సుఖ్‌నగర్: తొలి తెలుగు ప్రధాని, గొప్ప ఆర్థిక సంస్కరణవేత్త, బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు అని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి అన్నారు. భారతరత్న పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా ఆర్‌కేపురం డివిజన్ అల్కాపురి చౌరస్తాలో పీవీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్సీ వాణిదేవి, చిలుక ఉపేందర్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాణిదేవి మాట్లాడుతూ, భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలను తీసుకొచ్చి భారత్ ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి పీవీ అని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో సామాజిక సేవకులు చిలుక ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండి మధు సూధన్ రావ్, పీవీ శశిధర్ రావ్, తలాటి రమేష్ నేత, సురేంద్ర కుమార్, బొడ్డుపల్లి మహేందర్, శ్రీశైలం ,జహంగీర్, నగేష్, సంతోష్ పాల్గొన్నారు.

లింగోజిగూడ : మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా అసెంబ్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు.


అల్కాపురిలో పీవీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఉపేందర్‌రెడ్డి

ఓల్డ్‌మలక్‌పేటలో..

చాదర్‌ఘాట్: ఓల్డ్‌మలక్‌పేటలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు చౌకి రవికుమార్, పాశం రాజేందర్ యాదవ్, నర్సింగ్‌రావు, ప్రభాకర్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు అమ్మితే చర్యలు

హస్తినాపురం: ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలను అమ్మితే సహించేది లేదని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సరూర్‌నగర్ మండల విద్యాశాఖ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం హస్తినారం డివిజన్ పరిధిలోని సాగర్‌రోడ్డు నాగార్జున కాలనీలోని ఓ పాఠశాల గదిలో పెద్ద సంఖ్యలో పుస్తకాలు నిల్వ చేశారని కార్పొరేట్ విద్యానియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. దీంతో ఎఆర్‌పీ పి.రమేశ్ అక్కడకు చేరుకుని స్టడీ మెటీరియల్ ఉన్న గదిని సీజ్ చేశారు. కార్యక్రమంలో యోగేశ్‌యాదవ్, సాయికుమార్, నందిగామ వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని పాఠశాలను సీజ్ చేయాలి

ప్రైవేట్ స్కూల్ ముందు బీసీ, విద్యార్థి సంఘాల ధర్నా

హస్తినాపురం: అనుమతులు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు తీసుకుంటున్నారని, సదర ప్రైవేట్ పాఠశాలను ప్రభుత్వం వెంటనే సీజ్ చేయాలని బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కుర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హస్తినాపురం డివిజన్‌లోని జిల్లా పరిషత్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఓ ప్రైవేట్ పాఠశాల ముందు బీసీ యువజన సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాం మాట్లాడుతూ, ఎలాంటి అనుమతులు లేకపోయినా సీబీఎస్‌ఈ పర్మిషన్ ఉందని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసి నాలుగు వందలకు పైగా అడ్మిషన్లు తీసుకున్నారని ఆరోపించారు. సీబీఎస్‌ఈ అని ఫీజులు కట్టించుకొని స్టేట్ సిలబస్‌ను బోధిస్తున్నారన్నారు. ఇదే విషయమై సదరు పాఠశాలపై పోలీసు అధికారులకు, విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ స్కూల్‌పై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేశ్‌యాదవ్, బీసీ, విద్యార్థి సంఘాల నాయకులు పానగంటి విజయ్‌కుమార్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు భాస్కర్ మేరు, వరికుప్పల మధు తదితరులు పాల్గొన్నారు.

రహదారులు మురుగుమయం

- ఇటు వాన నీరు.. అటు డ్రైనేజీ నీరు
- రోడ్లను ముంచెత్తుతున్న మురుగు
- దుర్వాసనతో కాలనీవాసుల అవస్థలు
- నివారణ చర్యలపై అధికారుల నిర్లక్ష్యం

ఎల్బీనగర్: వాన కురిసినప్పుడు కాలనీలను ఒకపక్క డ్రైనేజీ నీరు.. మరోపక్క వర్షం నీరు ముంచెత్తుతోంది. దుర్వాసనతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీలు నిండి పలు కాలనీలు చిన్నపాటి ఊట చెరువుల్లా మారాయి. దీంతో ఆయా కాలనీల వారు ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు కాలనీల్లో ఈ పరిస్థితి నెలకొంది. చిన్న పాటి వర్షానికే డ్రైనేజీలు పొంగడం వల్ల రోడ్లన్నీ మురుగునీటితో జలమయం అవుతుండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని పాదచారులు, వాహనదారులు వాపోతున్నారు.

దుర్వాసన.. నీటి కాలుష్యం

పొంగుతున్న డ్రైనేజీల కారణంగా పరిసరాలు అస్తవ్యస్తంగా మారి దుర్వాసన వస్తోంది. ఫలితంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. వర్షా కాలంలో డ్రైనేజీ నీరు తాగునీటిలో కలుస్తోంది. నీటి కాలుష్యం కారణంగా జనం అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం పరిధిలో చంపాపేట, హస్తినాపురం, వనస్థలిపురం తదితర డివిజన్లలో నీటి కాలుష్య సమస్య ఉన్నట్టు తెలుస్తోంది.


అల్కాపురి చౌరస్తాలో పొంగుతున్న డ్రైనేజీ


నందనవనం కాలనీలో ఇదీ పరిస్థితి

అధికారుల నిర్లక్ష్యంతోనే..

పొంగుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంలో వాటర్ వర్క్స్ అధికారులు విఫలమవుతున్నారే విమర్శలు వినిపిస్తున్నాయి. పొంగుతున్న డ్రైనేజీలను అధికారులు వెంటనే శుభ్రం చేయించకపోవడంతో రోజంతా మురుగునీరు రోడ్లపై పారుతోంది. ఫలితంగా దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

◆ ఇప్పటికైనా అధికారులు స్పందించి పొంగుతున్న డ్రైనేజీలను శుభ్రం చేయించి మురుగునీరు రోడ్లపైకి రాకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి..

కాలనీలో డ్రైనేజీలు పొంగి రోడ్లు దుర్గంధం వెదజల్లుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. రోజంతా రోడ్లపై మురుగు పారుతుండంతో ఇంటి నుంచి బయటకు రావాలంటే తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.
– ఎల్లయ్య, హస్తినాపురం

జీతాలు రాక దివ్యాంగ ఉద్యోగుల అవస్థలు

చాదర్‌ఘాట్: మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని దివ్యాంగ సహకార ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్ఎస్ చారి తెలిపారు. శుక్రవారం ఆయన మలక్‌పేటలో మాట్లాడుతూ, అధికారులకు పలుమార్లు వినతి పత్రం ఇచ్చినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణకు సైతం ఇబ్బందిగా ఉందన్నారు. వెంటనే అధికారులు స్పందించి దివ్యాంగుల సహకార సంస్థ ఉద్యోగులకు జీతాలు విడుదల చేయాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రిని కలిసిన యూత్ కాంగ్రెస్ నేత


సీఎం రేవంత్‌రెడ్డిను కలిసిన సంఘిరెడ్డి

మలక్‌పేట: యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ప్రొద్దుటూరి సంఘిరెడ్డి ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంను, రాజ్యసభ సభ్యుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపినట్టు సంఘిరెడ్డి శుక్రవారం తెలిపారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని, పార్టీ కోసం శ్రమించే వారికి సముచిత స్థానం ఉంటుందని సీఎం చెప్పారని అన్నారు.

అందరికీ అందుబాటులో అత్యున్నత వైద్యసేవలు

సైదాబాద్: అందరికీ అందుబాటులో అత్యున్నత వైద్యసేవలు అందిస్తున్నామని ఓనస్ రోబోటిక్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు తెలిపారు. తూర్పు హైదరాబాద్ పరిధిలో రోబోటిక్, ఏఐ ఆధారిత ఆధునాతన విధానాలతో సామాన్య ప్రజలకు సైతం ఆర్థిక భారం లేకుండా సేవలందిస్తూ ఓనస్ తన ప్రత్యేకతను చాటుకుంటున్నదని అన్నారు. చంపాపేటలోని హాస్పిటల్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఓనస్ ఆస్పత్రిలో ఆదివారం అత్యాధునిక కార్డియాలజీ విభాగాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో కలిసి కార్డియాలజీ విభాగం బ్రోచర్‌ను విడుదల చేశారు. కార్డియాలజీ విభాగం అధిపతి డాక్టర్ లక్కిరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ రవికిరణ్ పాల్గొన్నారు.

గడ్డిఅన్నారం అభివృద్ధికి నిధులు కేటాయించండి

చైతన్యపురి: జీహెచ్‌ఎంసీ ఈస్ట్ జోనల్ కమిషనర్ (జెడ్సీ)గా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్‌ను శుక్రవార గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు. డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరయ్యేలా చూడాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ జెడ్సీని కోరారు. కార్పొరేటర్ వెంట స్థానిక బీజేపీ అధ్యక్షుడు దాసరి జయప్రకాష్ ఉన్నారు.



జెడ్సీకి జ్ఞాపిక అందజేస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

రూ. 3 కోట్ల ప్రభుత్వ స్థలం ఆక్రమణకు యత్నం

కబ్జాదారులకు మద్దతు పలుకుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

మన్సూరాబాద్: సుమారు రూ.3 కోట్ల జీహెచ్‌ఎంసీ స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఫిర్యాదు చేసినా టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోకుండా ఆక్రమణదారులకు మద్దతు పలుకుతున్నారని సమీప కాలనీలవాసులు ఆరోపిస్తున్నారు. వివరాలు... మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారాస్టేట్స్ కాలనీ మొదటి గేటు సమీపంలో ప్రభుత్వ నిబంధనల మేరకు సెట్‌బ్యాక్ వదిలి అపార్ట్‌మెంట్ నిర్మాణం మొదలు పెట్టారు. నిర్మాణం పూర్తి కావడంతో కొన్నేళ్ల తర్వాత అపార్ట్‌మెంట్ యజమాని సెట్ బ్యాక్ స్థలాన్ని తిరిగి చదును చేయటానికి ప్రయత్నించాడు. విషయం గమనించిన స్థానిక కాలనీలవాసులు అడ్డుకుని టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. జీహెచ్‌ఎంసీ స్థలాన్ని కాపాడాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆక్రమణదారులకు మద్దతుగా నిలుస్తున్నారని, రోడ్డు కోసం వదిలిన స్థలాన్ని రాజకీయ పైరవీలతో తిరిగి ఆక్రమించేందుకు అపార్ట్‌మెంట్ యజమాని యత్నిస్తున్నాడని, ఈ స్థలాన్ని అధికారులు రక్షించాలని కాలనీలవాసులు కోరుతున్నారు. కాగా, ఈ విషయంపై హయత్‌నగర్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ పావనిని వివరణ కోరగా..సెట్‌బ్యాక్ స్థలానికి ఫెన్సింగ్ వేసి గ్రీనరీ ఏర్పాటు చేసి.. ఇది జీహెచ్‌ఎంసీ స్థలమని పేర్కొంటూ బోర్డు పెడుతున్నామన్నారు. సెట్‌బ్యాక్‌తో వదలిన స్థలంలో నిర్మాణాలు చేపడితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


జీహెచ్‌ఎంసీ స్థలంలో గ్రీనరీ పేరుతో వేసిన ఫెన్సింగ్

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్

హయత్‌నగర్: ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా హయత్‌నగర్‌కు చెందిన తిరుమల శ్రీనివాస్ గౌడ్ (టైగర్ శ్రీను) నియమితులయ్యారు.ఈ మేరకు రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ, ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.


నియామక పత్రం అందజేస్తున్న నర్సింహారెడ్డి

ఎల్బీనగర్ ఠాణా పరిధిలో బాలుడి అదృశ్యం


జగదీష్

నాగోలు: ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలుడు కనిపించకుండాపోయిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా, ఖైస్‌బుగ్గ గ్రామంకు చెందిన పల్లపు రజిత వారి కుటుంబ సభ్యులు కొంత కాలం క్రితం నగరానికి వచ్చి బైరామల్‌గూడ, సాయినగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గురువారం కుటుంబ సభ్యులందరూ భోజనం చేసి నిద్ర పోయారు. రజిత కుమారుడు పల్లపు జగదీష్(16) ఇంట్లో నుంచి రూ. 2 వేల నగదు, తండ్రి మొబైల్ ఫోన్ తీసుకుని కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు అతడి కోసం స్థానికంగా గాలించడంతో పాటు స్నేహితులు, బంధువులను వాకబు చేసినా ఫలితం లేకుండాపోయింది. దీంతో కుటుంబ సభ్యులు శుక్రవారం ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలకు ఇబ్బందులు రాకుండా రహదారి నిర్మించండి

మంత్రి కోమటిరెడ్డికి కార్పొరేటర్ కొప్పుల వినతి

మన్సూరాబాద్: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యవంతంగా ఉండేలా విజయవాడ జాతీయ రహదారి నిర్మాణ పనులను చేపట్టాలని కోరుతూ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డిని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మన్సూరాబాద్‌లోని తన కార్యాలయంలో మాట్లాడుతూ, విజయవాడ జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా స్థానికంగా నిర్మిస్తున్న అండర్ పాస్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని మంత్రికి వివరించానని తెలిపారు. రోడ్డు నిర్మాణం విషయంలో స్థానిక కార్పొరేటర్ల సమక్షంలో ప్రజల అభిప్రాయం సేకరించి పనులు చేపట్టాలని ఆర్ అండ్ బీ అధికారి ధర్మారెడ్డిని మంత్రి ఆదేశించారని స్పష్టం చేశారు. జాతీయ రహదారి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలనీలకు కనెక్టివిటీ రోడ్డు, పలుచోట్ల యూ టర్న్‌లు, వ్యాపారులకు ఇబ్బందులు కల్గకుండా ప్రణాళికలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారన్నారు. కార్యక్రమంలో హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్: మరమ్మతు పనుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని కింద పేర్కొన్న ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈ హన్మంత్‌రెడ్డి తెలిపారు.

ఉ. 11 నుంచి 11.30 గంటల వరకు...

◆ పూర్ణోదయ కాలనీ, పూర్ణోదయ కాలనీ పార్కు, పద్మావతి కాలేజీ, ఇంద్రప్రస్థ ఫేజ్–2, సుబ్రహ్మణ్యనగర్, కరణ్‌బాగ్ పరిసర ప్రాంతాలు.

ఉ. 11:30 నుంచి మ. 12 గంటల వరకు...

ఎస్ఆర్‌టీ కాలనీ, గాంధీ కా పుత్లా, మార్నింగ్ స్టార్, కమ్యూనిటీ హాల్, టెంపుల్ పీటీ, అజ్మత్‌నగర్ నాలా, ఇమాం బాడా నాలా పరిసర ప్రాంతాలు.

మ. 12 నుంచి 12.30 గంటల వరకు...

మోర్ సూపర్ మార్కెట్, నాగ దేవాలయం, మండల్ ఆఫీస్, బాలదానమ్మ బస్తీ, గణేష్ టెంపుల్ మెయిన్‌రోడ్, ముస్తానా హాస్పిటల్, హుస్సేనీ మొహల్లా, ఎస్‌డీఎం స్కూల్, గోల్ కబర్ పరిసర ప్రాంతాలు.

మ. 12 నుంచి ఒంటి గంట వరకు...

నూర్ కేఫ్ హోటల్, సుల్తాన్‌పురా, గ్రాండ్ హోటల్, కాలి కబర్, మెస్కో హాస్పిటల్, ప్రవీణ్ కేఫ్, అబీద్ అలీ ఐ, ఇమ్లీబన్ బస్టాప్ పరిసర ప్రాంతాల్లో కరెంట్ ఉండదని డీఈ తెలిపారు.

ఓల్డేజ్ హోమ్‌లో చీరల పంపిణీ

మలక్‌పేట: శ్రేష్ఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూసారంబాగ్‌లోని గవర్నమెంట్ ఓల్డేజ్‌హోమ్‌లో వృద్ధులు, వికలాంగ మహిళలకు శుక్రవారం చీరలు, డ్రెస్ మెటీరియల్స్ ఉచితంగా అందజేశారు. దాతల సహకారంతో సుమారు వంద మందికి దుస్తులు పంపిణీ చేశామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సీఈఓ కంకణాల ఎప్రాయిమ్ తెలిపారు. హోమ్ ఇన్‌చార్జి పారిజాత, హోమ్ నర్సింగ్ కేర్ టేకర్ శారా, దాతలు పావని, వలంటీర్ రమ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL, DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT :: AT L.B.NAGAR

O.S.NO.359 of 2024

Between:

Smt. Yeditha Lakshmi Kantham W/o Late Pelluri Venkata Lakshmi Narasimha Rao, aged about 72 years, Occu: Retd. Govt Employee, R/o H.No.11-8-143, Road No.3, Vikas Nagar, Near HUDA Complex, Saroornagar, Ranga Reddy District, Telangana- 500035.
....Plaintiff

And

1.The Tahsildar, Mandal Revenue Office, Saroornagar Mandal, Saroor nagar, Ranga Reddy District, Telangana.

2.The Tahsildar, Mandal Revenue Office, Hayathnagar Mandal, Hayath nagar, Ranga Reddy District, Telangana.

3.The Tahsildar, Mandal Revenue Office, Gandipet Mandal, Gandipet, Ranga Reddy District, Telangana.

4.The Tahsildar, Mandal Revenue Office, Yadlapadu Mandal, Yadlapadu, Palnadu District, Andhra Pradesh.

5.All Concerned ...Defendants

To

All Concerned

NOTICE

Take notice that the Plaintiff has filed the above suit for Declaration to Declare her as the Legal Heir of **Late Pelluri Venkata Lakshmi Narasimha Rao,** S/o Late Pelluri Singa Raju and Successor of the Suit Schedule Properties mentioned below i.e Schedule "A" to "F". The Hon'ble Court was pleased to order for publication of this Notice in the above Suit and the matter is posted to 09-08-2024 at 10.30 A.M., if any person/persons have any objection or claim, may appear before this Hon'ble Court on 09-08-2024 at 10.30 A.M., either in person or through Counsel/Advocate otherwise the matter will be adjudicated and decided in your absence due process of Law.

"A" SCHEDULE PROPERTY

All that the property bearing H.No.11-8-143, Plot No.31, admeasuring 150 Sq. Yds., equivalent to 125.4 Sq.Mtrs. And Plot No.32, admeasuring 150 Sq. Yds., equivalent to 125.4 Sq. Mtrs., total admeasuring 300 Sq.Yds., equivalent to 250.8 in Survey No.18, Situated at Road No.3, Vikas Nagar, Near HUDA Complex, Saroornagar, Ranga Reddy District, Telangana State. bounded by :- North: 30' Wide Road, South: Plot Nos.24 & 25, East: Plot No.30, West: Plot No.33.

"B" SCHEDULE PROPERTY

All that the property bearing Plot No.30, admeasuring 150 Sq.Yds., equivalent to 125.4 Sq.Mtrs., in Survey No.18, Situated at Saroornagar Village and Mandal, Ranga Reddy District, Telangana State, bounded by:- North: 30' Wide Road, South: Plot No.23, East: Plot No.29, West: Plot No.31.

"C" SCHEDULE PROPERTY

All that the property bearing Plot No.29, admeasuring 150 Sq.Yds., equivalent to 125.4 Sq.Mtrs., in Survey No.18, Situated at Saroornagar Village and Mandal, Ranga Reddy District, Telangana State, bounded by:- North: Plot No. 30' Wide Road, South: Plot No.22, East: Plot No.28, West: Plot No.30.

"D" SCHEDULE PROPERTY

All that the property bearing Plot No.178, admeasuring 267 Sq.Yds., equivalent to 223.24 Sq.Mtrs., in Survey Nos.79 and 86 to 89, Situated at Bagh Hayathnagar, Hayathnagar Gram panchayath, Hayath nagar Taluk (Presently Hayathnagar Mandal), Ranga Reddy District, Telangana State, bounded by:- North: Plot No. 177, South: Road, East: 25' Wide Road, West: Plot No.191.

"E" SCHEDULE PROPERTY

All that the property bearing Flat/Unit bearing No.1204, in 12th Floor, Block No.9, Designated Flat No. M-9-1204, built up area, 996 Sq.Feet, Proportionate undevided share of land admeasuring 29.37 Sq.Yds. or equivalent to 24.55 Sq.Mtrs. (out of total admeasuring Ac.67-16 Gts.), Situated at Manikonda Jagir Village, Rajendranagar Mandal (Presently Gandipet Mandal), Ranga Reddy District, Telangana State, bounded by:- North: Lift/Open to Sky, South: Open to Sky, East: Corridor, West: Open to Sky

"F" SCHEDULE PROPERTY

All that the property bearing H.No.1-44, admeasuring 726 Sq.Yds. Survey No.312/A, Situated at Jaladi Village, Jaggapuram Gram Panchayath, Yadlapadu Mandal, Narasaraopet District (Presently Palnadu District), Andhra Pradesh, bounded by:- North: Jetti Narasaiah and others Land, South: Road, East: Road, West: Land of Jagarlamudi Adeyya

Hence this Notice

(BY ORDER OF THE COURT)
A.SURENDER RAJ,
A.PRATAP REDDY,
S.JAYASUDHA DEVI,
Advocates,
D.No.11-13-1325, Road No.4A, Margadarshi Colony,S.R.K.Puram, Saroornagar, Hyderabad - 500 102
Mobile No:9010818890